క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే నివాళులు



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మడూర్ మాజీ ఉపసర్పంచ్ రమేష్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డి, రాజు, స్వామి, మాజీ సర్పంచ్‌లు కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, రంగారావు, రవిందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, దుర్గేష్ అన్నారు. మండల పరిధిలోని తన్‌పల్లిలో బుధవారం ఆర్‌వీఎం ఆస్పత్రి వైద్యబృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సౌమ్య, సింధు, మానస, తదితరులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారు



ఆహ్వాన పత్రికలను అందజేస్తున్న అరుణ్‌గురుస్వామి

నర్సాపూర్: మండల కేంద్రంలో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో నవంబరు 26న అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ముహూర్తం ఖరారు చేసినట్లు సనత్‌నగర్‌కు చెందిన అరుణ్‌గురుస్వామి చెప్పారు. ఈ మేరకు విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికలు తయారు చేయించి స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్‌తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులకు బుధవారం అందజేశారు. నవంబరు 24 నుంచి ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు నాగరాజు, రమేష్‌గౌడ్, రాంలు, అశోక్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, గంగరాంగౌడ్, మురళీరెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

జానపద పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందజేస్తున్న డీఈఓ

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి జానపద పోటీలకు ఎంపికై నట్లు ఎంఈఓ సీతారాం అన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను ఆయన అభినందించారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై హెచ్‌ఎం పరమేశ్వర్‌రెడ్డి అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు చేతుల పరిశుభ్రత చూపే ప్రభావాలను వివరించారు. అనంతరం విద్యార్థుల చేతల పరిశుభ్రతపై ప్రాక్టికల్‌గా చేయించారు.

విధులకు మళ్లీ డుమ్మా!

- ఉన్నతాధికారుల అండదండలతో ఇష్టారాజ్యం
- రెండేళ్లుగా డిప్యూటేషన్.. తిరిగి విధుల్లో చేరినా అదే సీను
- వారంరోజుల పాటు సెలవుపై వెళ్లిన పంతులమ్మ
- తెరుచుకోని రంజానాయక్ తండా పాఠశాల



రంజానాయక్ తండా పాఠశాలకు తాళం వేసిన దృశ్యం

రేగోడ్(మెదక్): ఆ పంతులమ్మ రూటే సెపరేటు.. ఉన్నతాధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. దీనికి తోడు విద్యాశాఖతో కుమ్మక్కైనట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండుళ్లుగా బడి బంద్ ఉండగా.. ఇటీవల డిప్యూటేషన్‌పై ఉన్న ఉపాధ్యాయురాలు విధుల్లో చేరినా బడి మాత్రం తెరుచుకోలేదు. వివరాల ప్రకారం.. రేగోడ్ మండలంలోని రంజానాయక్ తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో సుమారు పదిహేను మంది విద్యార్థులు ఉండగా.. ఓ టీచర్ విధులు నిర్వహిస్తోంది. రెండేళ్ల క్రితం ఆ టీచర్ డిప్యూటేషన్‌పై వెళ్లగా అప్పటి నుంచి బడికి తాళం పడింది. ఇటీవల డిప్యూటేషన్ కాలపరిమితి ముగియడంతో సెప్టెంబర్ 4న ఆమె మళ్లీ విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. అయితే ఆమె విధుల్లో చేరినా ఒక్కరోజూ కూడా బడి తెరుచుకోలేదు. ఈ విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. విధుల్లో చేరిన వెంటనే మళ్లీ వారం పాటు సెలవులో వెళ్లినట్లు తెలుస్తోంది. పనిచేయకుండానే ప్రభుత్వం నుంచి వేలల్లో వేతనాలు పొందుతూ బడికి రాకపోయినా ఆ పంతులమ్మపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

విద్యార్థులకు తీరని అన్యాయం..

రంజానాయక్ తండా పాఠశాలకు తాళం పడడంతో గిరిజన తండా విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. రెండేళ్లుగా బడి మూతపడిన పట్టించుకునే నాథుడే లేరన్నారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు సాక్షిలో కథనాలు ప్రచురితమైనా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే ఆమెకు సెక్రటేరియట్‌లో అండదండలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే పాలకులు, అధికారుల తీరుతో గిరిజన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిధులు హాంఫట్ ?

రెండేళ్లుగా రంజానాయక్ తండా బడి మూతబడి ఉంది. ఈ సమయంలో విడుదలైన నిధులను హాంఫట్ జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బడికి తాళం వేసి ఉన్నా.. బడి మెయింటెనెన్స్ కింద ఖర్చు చేసినట్లు లెక్కలు చూపి డ్రా చేసినట్లు తెలుస్తోంది. అదే విధంగా తిమ్మాపూర్ పాఠశాలలో ఒకరి ఖాతాలో డబ్బులు వేసి డ్రా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం స్పందించి నిస్పక్షపాతంగా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

డ్యూటీకీ రాకపోతే జీతం కట్‌చేస్తాం

రంజానాయక్ తండా పాఠశాల టీచర్ రెండేళ్లుగా డిప్యూటేషన్‌పై వెళ్లింది. ఇటీవల తిరిగి విధుల్లో చేరింది. అయితే మళ్లీ సెలవులు కావాలని అడిగితే ఇవ్వలేదు. విధుల్లో చేరినా ఒక్కరోజే బడి తాళం తీయలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

– గుర్నాథ్, ఎంఈఓ, రేగోడ్

సెలవుపై వెళ్లారు

రంజానాయక్ తండా పాఠశాల టీచర్ సెప్టెంబర్ 4న విధుల్లో చేరి మళ్లీ సెలవుపై వెళ్లారు. అలాగే రంజానాయక్ తండా పాఠశాలకు సంబంధించిన నిధులను ఆమె ఉన్నప్పుడే విత్ డ్రా చేశారు.

– ప్రేమ్ ప్రసాద్, కాంప్లెక్స్ హెచ్‌ఎం

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



తరుణ్



అర్చన



అభిలాశ్



లోకేష్

చేగుంట(తూప్రాన్): రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వడియారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ నాగరాజు తెలిపారు. గజ్వేల్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్‌గేమ్ ఫెడరేషన్ వాలీబాల్ పోటీల్లో వడియారం పాఠశాల పదోతరగతి విద్యార్థులు తరుణ్, అర్చన ఎంపికైనట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు లీలావతితో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

పరుగుపందెం పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ ఫెడరేషన్ 200 మీటర్ల పరుగుపందెం పోటీల్లో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థిని దాల లిఖిత ప్రతిభ చాటిందని ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని బుధవారం ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

అల్లాదుర్గం(మెదక్): రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు మండలంలోని ముస్లాపూర్ పాఠశాల విద్యార్థి అభిలాశ్ ఎంపికయ్యారు. ఈ మేరకు అభిలాశ్‌ను హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు జనార్దన్, అంజయ్య అభినందించారు.

వాలీబాల్ పోటీలకు కొడుపాక విద్యార్థి

పాపన్నపేట(మెదక్): మండలంలోని జూనియర్ కళాశాలకు చెందిన లోకేష్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సింలు తెలిపారు. కొడుపాకకి చెందిన లోకేష్ పటాన్ చెరులో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జీఫ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, లెక్చరర్లు సంతోషం వ్యక్తం చేశారు.



విద్యార్థిని లిఖితను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గీతా విద్యార్థి ఎంపిక

తూప్రాన్: రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు పట్టణంలోని గీతా స్కూల్‌కు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్‌రాజ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్, పీఈటీలు శైలేందర్, కరుణాకర్, స్వప్న, జ్యోత్స్న, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు

రామాయంపేట(మెదక్): స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆస్పత్రిలో నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైద్యశాఖ మంత్రి, మెదక్ ఎమ్మెల్యే సహకారంతో జనరేటర్ మంజూరైందన్నారు. త్వరలో డాక్టర్లతోపాటు ఇతర సిబ్బంది పోస్టుల భర్తీ విషయమై ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. మాజీ ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింబాద్రి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి, నీటి శుద్ధి యంత్రం దాత దారం రమేశ్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యం, ఆస్పత్రి ఫార్మాసిస్ట్ శ్రీధర్, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.



నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న సుప్రభాతరావు



సామూహిక సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు, టీచర్లు, వైద్యులు

సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రభుత్వ వైద్యాధికారి జ్యోత్స్నదేవి

తూప్రాన్: సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ప్రభుత్వ వైద్యాధికారి జ్యోత్స్నదేవి అన్నారు. బుధవారం మండలంలోని గ్రంథాలయంలో మండల స్థాయి పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి మాట్లాడుతూ తల్లులు సరైన ఆహారం తీసుకుంటేనే అనీమియా తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ అమర్‌సింగ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడవాలి

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి చౌరస్తాలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కలాలి స్వరూప మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు ఎదిగిన మహనీయుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరప్ప, రవిశంకర్, భరత్, విఠల్, మందిర్, శంకర్, శ్రీనివాస్, రాజేశ్వర్, పాపయ్య, మల్లేశం, మల్లయ్య, కృష్ణ, పాండు, చెన్నయ్య, అరుణ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

బీవీ రాజు కళాశాలలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ వైస్ చైర్మన్, కాలేజీ ప్రతినిధులు

నర్సాపూర్: విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా సంస్థలు వృక్షాలుగా ఎదిగాయని సొసైటీ వైస్ చైర్మన్ రాజగోపాల్ అన్నారు. సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ బీవీ రాజు జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైస్ చైర్మన్ ప్రారంభించారు. అనంతరం పలువురు విద్యార్థులు, ఉద్యోగులతో కలిసి రక్తదానం చేశారు. ఈ మేరకు కాలేజీ ఉద్యోగులకు దుస్తులు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు, అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె, డైరెక్టర్ లక్ష్మిప్రసాద్, మేనేజర్ బాపిరాజు, ఏఓలు సురేష్, అశోక్ రెడ్డి, పలువురు హెచ్ఓడీలు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

ఆర్‌డీఓ మైపాల్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): జీపీఓలు విధులపై అంకిత భావంతో నిర్వహించాలని నర్సాపూర్ ఆర్‌డీఓ మైపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జీపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీఓలకు కేటాయించిన గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అందరూ సమయపాలన పాటించాలని, గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. విధులపై నిర్లక్ష్యధోరణి అవలంభించే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఉప తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్.కిషన్, తదితరులు ఉన్నారు.



జీపీఓలతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌డీఓ మైపాల్‌రెడ్డి

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

శివ్వంపేట(నర్సాపూర్): ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఉద్యానశాఖ అధికారి సంతోష్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపేటలో పలువురు రైతులు పొలాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ జంతువుల బెడద లేకుండా ఆయిల్ పామ్ సాగు చేసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. రూ.200 విలువ చేసే ఆయిల్‌పామ్ మొక్కను సబ్సిడీపై కేవలం రూ.20కే ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



రైతు పొలంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటించిన అధికారులు

మూగజీవాలకు గాలికుంటు టీకాలు

శివ్వంపేట(నర్సాపూర్): మూగజీవాలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య అన్నారు. బుధవారం మండల పరిధి గుండ్లపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించడంతో పాటు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీ జనార్దన్‌రావు, మండల పశువైద్యాధికారులు సంధ్య, ప్రియాంక, ఫార్చీన్, గోపాల మిత్ర సూపర్ వైజర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



మనోహరాబాద్: రైతులకు మందులు అందజేస్తున్న వెంకటయ్య

తప్పనిసరిగా వేయించాలి

మనోహరాబాద్(తూప్రాన్): రైతులు పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యురాలు లక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని పోతారం, జీడిపల్లిలో పాడిపశువులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7వ జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని ఈనెల 15 నుంచి నవంబర్ 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనునట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యులు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు ప్రారంభం

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని శేరిల్లాలో బుధవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి రేఖ మాట్లాడుతూ అన్ని గ్రామాల రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయించుకోవాలని తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొట్టాల, కంచన్‌పల్లిలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి ఫర్వీన్‌ఫాతిమా తెలిపారు. పశుపోషకులు వైద్యసిబ్బందికి సహకరించి సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో బుధవారం వెటర్నరీ డాక్టర్ గీతామాలిక ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గురువారం మడూర్‌లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది విజయ్, రాజు, కార్తీక్, లచ్చయ్య, గోపాల మిత్ర సుధాకర్ ఉన్నారు.



చిన్నశంకరంపేటలో

సంక్షిప్త వార్తలు

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నర్సాపూర్: పేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో నర్సాపూర్, శివ్వంపేట మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం నుంచి ఆర్థిక సహాయం మంజూరుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

◆ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొల్చారం(నర్సాపూర్): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినొద్దీన్ సూచించారు. బుధవారం పైతరలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ఫోన్ల ద్వారా వివిధ కేసుల్లో తమ పిల్లలు అరెస్టు అయినట్లు వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తూ ఓటీపీ అడిగితే చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ 17న ఉచిత వైద్య శిబిరం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మెడిసిటీ ఆస్పత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరంలో కన్ను, చెవి, ముక్కు, గొంతు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను పరీక్షించి మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. సమీప గ్రామాల ప్రజలు వైద్య పరీక్షల నిమిత్తం ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు.


◆ వైభవంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



పెద్ద శంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ముత్యాల పోచమ్మ దేవాలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనను అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ఒడి బియ్యం, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

◆ విద్యుత్ ప్రమాదాలు నివారించాలని వినతి

నర్సాపూర్: విద్యుదాఘాతానికి గురై మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ్ స్థానిక విద్యుత్ శాఖ ఏడీఈ రమణారెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్చారం మండలంలోని కొంగోడ్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌కు సరైన గద్దె లేనందున మూగ జీవాలు విద్యుదాఘాతానికి గురై మరణించాయన్నారు. మూగ జీవాలు చనిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఏడీఈ స్పందిస్తూ తాను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీజేపీ నాయకులు రాజేందర్, దయాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



◆ విద్యార్థి దశ చాలా కీలకం: సీఐ శ్రీను

కొమురవెల్లి(సిద్దిపేట): విద్యార్థి దశ ఎంతో కీలకమని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలు, సైబర్ మోసాలు, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్‌పై షీ టీంతో కలసి బుధవారం అవగాహన కల్పించారు. నీరజ, షీ టీం సభ్యులు సైదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264